# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

# కేంద్ర కమిటీ

**పత్రికా విజ్ఞప్తి**

**14 నవంబర్, 2022**

**ఆర్థికంగా బలహీన సెక్షన్స్ కు రిజర్వేషన్ పై సుప్రీం కోర్టు బ్రాహ్మణీయ తీర్పును వ్యతిరేకించండి!**

**ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సమూహాలకు ఉన్న రిజర్వేషన్ విధానాన్ని తుదముట్టించాలన్నబ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు ప్రయత్నానికి వ్యతిరేకంగా పోరాడండి!**

ఆర్థికంగా బలహీన సెక్షన్స్ కు రిజర్వేషన్ పై సుప్రీం కోర్టు ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఆర్థికంగా బలహీన సెక్షన్స్ కు రిజర్వేషన్ కల్పించే పేరు మీద నవంబర్ 7వ తేదీన సుప్రీం కోర్టు ఇచ్చిన ఈ తీర్పు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల కోసం స్పష్టమైన కార్యక్రమాన్ని తుడిచిపెట్టే దిశగా ఉన్నది. ఆర్థికంగా బలహీన సెక్షన్స్ సాధికారతకు ప్రత్యామ్నాయ చర్యలు కల్పించడానికి బదులు, భాజపా ప్రభుత్వం ఈడబ్ల్యుఎస్ కు 10 శాతం రిజర్వేషన్ కల్పించి, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు సామాజికంగా సమాన హోదాను నిరాకరిస్తున్నది. ఆర్ఎస్ఎస్-భాజపాలు 'నయా భారత్' పేరుతో హిందూ రాష్ట్రం రూపొందించే కార్యక్రమాలలో ఇది ఒకటి.

ఆర్థిక బలహీన సెక్షన్స్ కు 10 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు భాజపా ప్రభుత్వం 2019లో తీసుకువచ్చిన 103వ సవరణకు వ్యతిరేకంగా దాఖలయిన 40 పిటిషన్ లను విచారించేందుకు సుప్రీం కోర్టు 2022 నవంబర్ 7వ తేదీన ఆనాటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యూ. లలిత్ నేతృత్వంలో సుప్రీం కోర్టు ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఏర్పరచింది. ఈ రాజ్యాంగ ధర్మాసనం 3-2 అభిప్రాయాలతో 103వ సవరణ రాజ్యాంగబద్ధతను ఎత్తిపట్టింది. ఈడబ్ల్యుఎస్ కు 10 శాతం రిజర్వేషన్ కల్పించడం రాజ్యాంగ మౌలిక స్వరూపానికి వ్యతిరేకం కాదని తీర్పునిచ్చింది. ఈ తీర్పు భిన్న అభిప్రాయాలతో వచ్చిందని మీడియాలో ప్రచారం జరుగుతున్నది. అయితే ఇది వాస్తవం కాదు. నిజానికి, అసమ్మతి తెలిపిన జస్టిస్ యూ లలిత్, జస్టిస్ ఎస్ రవీంద్ర భట్ సూత్రబద్ధంగా 103వ సవరణకు వ్యతిరేకులు కాదు. కేవలం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సమూహాలకు చెందిన ఆర్థికంగా బలహీన ఉన్న సెక్షన్స్ ను ఇందులో చేర్చలేదన్న విషయంలో మాత్రమే విభేదించారు. ఈ తీర్పు ద్వారా సామాజిక వెనుకబాటుతనంపై ఆధారపడి ఇకపై చర్యలు చేపట్టరు.

దీర్ఘకాలంగా సామాజికంగా వెనుకబడిన కులాలు, సమూహాలపై బ్రాహ్మణీయ సమాజం రుద్దిన వివక్షను తొలగించేందుకు సామాజిక వెనుకబాటుతనం పునాదిగా రిజర్వేషన్ అవసరం. సుప్రీం కోర్టు తీర్పు సామాజిక వెనుకబాటుతనంతో రిజర్వేషన్ కల్పనను మార్చివేస్తుంది. 103వ సవరణ చట్టం అధికరణం 15(4), 15(5), అధికరణం 16(4) ఆర్థికంగా వెనుకబాటుతనంపై ఆధారపడి కల్పించే 10 శాతం రిజర్వేషన్ ను ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ఈ తీర్పు మినహాయింపును కల్పిస్తుంది. 1992 నాటి ఇందిరా సహానీ తీర్పులో, సుప్రీం కోర్టు 9 మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఆర్థిక వెనుకబాటుతనంపై ఆధారపడి 10 శాతం రిజర్వేషన్ కల్పించడం రాజ్యాంగ వ్యతిరేకమని పేర్కొంది. అలాగే రిజర్వేషన్ 50 శాతం కొలమానాన్ని మించకూడదని పేర్కొంది. నవంబర్ 7వ తేదీన సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ఇచ్చే రిజర్వేషన్ ల అమలు లేకుండా చేస్తుంది. జనాభాను బట్టి చూసుకున్నప్పుడు సామాజిక వెనుకబాటుతనం ఉన్న సమూహాలకు ప్రస్తుత రిజర్వేషన్ విధానం కూడా సరిపోదు. వాళ్లకు ప్రభుత్వ రంగంలో తగిన నిష్పత్తిలో ప్రాతినిధ్యం లేదు. ఎస్సీలకు 4.6 శాతం తక్కువగా ఉండగా, ఎస్టీలకు 1.5 శాతం కంటే తక్కువగా ఉన్నది. ఓబీసీలలో 53 నుంచి 54 శాతం వరకు ఉన్నది. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ విధానంతో ప్రభుత్వ ఉద్యోగాలలో, విద్యా సంస్థలలో అణగారిన సమూహాల నుంచి సెలెక్షన్స్ తీవ్రంగా పడిపోతాయి. అణగారిన సమూహాలకు రిజర్వేషన్ విధానం ప్రారంభమయిన నాటి నుంచి రిజర్వేషన్ విధానాన్ని అమలు చేయడంలో అనేక లోపాలు జరుగుతున్నాయి. ఈ తీర్పు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బలంగా చెప్పిన సామాజిక న్యాయం, సామాజిక సమానత్వ భావాలకు పూర్తిగా వ్యతిరేకమైనది. ఈ ప్రభుత్వం యావత్తు ప్రజా వ్యతిరేక విధానాలను తీసుకువచ్చి దేశాన్ని శ్మశానంగా మార్చివేసింది. ఇప్పుడు ఈ

ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన సెక్షన్స్ కోసం మొసలి కన్నీళ్లు కారుస్తున్నది. ఆర్థికంగా బలహీన సెక్షన్స్ కోసం అసంఖ్యాక కార్యక్రమాలు చేపట్టడానికి బదులుగా, భారతదేశంలో పేదరికం పెరుగుతున్నది. ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం మనస్ఫూర్తిగా ఈ విధానాలను అమలుపరచకుండా ఉంటున్నదన్నది దాచేస్తే దాగని సత్యం.

రిజర్వేషన్ విధానాన్ని బ్రాహ్మణీయం చేయడాన్ని, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల సామాజిక వివక్షలకు వ్యతిరేకంగా ఉన్న సౌకర్యాలను నాశనం చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ బలంగా వ్యతిరేకిస్తున్నది. సామాజికంగా అణగారిన సమూహాలకు రిజర్వేషన్ విధానాన్ని నీరు కార్చేందుకు ఈ అంబేద్కర్ వ్యతిరేక, దళిత వ్యతిరేక, బీసీ వ్యతిరేక, ఆదివాసుల వ్యతిరేక ఫాసిస్టు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టవలసిందిగా యావత్తు ప్రగతిశీల, ప్రజాస్వామిక, ఆదివాసీ, ప్రజా సంఘాలకు, దళిత సంఘాలకు, బీసీ సంఘాలకు, అంబేద్కర్ సంఘాలకూ పిలుపునిస్తున్నది.

Abhay

**అభయ్**

**అధికార ప్రతినిధి,**

**కేంద్ర కమిటీ**